


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

గురువారం | 11 డిసెంబర్ 2025




## అయితే కడప.. లేదంటే రాజంపేట

-ఒంటిమిట్ట లో ర్యాలీలు ఉద్యమానికి ఊపిరి

-ఒంటిమిట్ట-కడప అనుబంధం సంఘీభావ ఉద్యమం

-రాయచోటి వద్దు - కడప ముద్దు -కదం తొక్కిన ఒంటిమిట్ట ప్రజలు

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం అయిన డిసెంబర్ 10న ఒంటిమిట్ట మండల ప్రజలు తమ హక్కుల కోసం గళమెత్తారు. అయితే కడప.. లేదంటే రాజంపేట నినదించారు. ఒంటిమిట్ట మండలాన్ని అన్నమయ్య జిల్లాలో చేర్చే గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. దీనికి నిరసనగా జేఏసీ పిలుపుతో మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలన్నీ ఒకే దిశగా కదిలాయి. వందలాదిగా గ్రామాల ప్రజలు, రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు, మరియు స్థానికులు ర్యాలీల్లో పాల్గొన్నారు. గ్రామాలనుండి తండోపతండాలుగా బయలుదేరి ఒంటిమిట్ట కేంద్రంలో కలిసే విధంగా ఏర్పాట్లు చేశారు. ర్యాలీలు శాంతియుతంగా, క్రమశిక్షణతో సాగాయి. ర్యాలీలో మా ఊరును మా నుంచే దూరం చేస్తారా? “మా అడుగులకు ఇంకా కడప ధూళే ఉంది”చరిత్ర మర్చిపోకండి మమ్మల్నీ మర్చిపోకండి, పటంలో గీతలు గుండెల్లో మిగతా 2లో





## రైతులకు మేలు చేస్తాం

-గతంలో జరిగిన దోపిడి కి అడ్డుకట్ట వేస్తాం

-సొసైటీ ఆస్తులు స్వాధీనం చేసుకుంటాం

-ఘనంగా మన్నూరు సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం మహోత్సవం

-నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట,మేజర్ న్యూస్‌బీ మన్నూరు సొసైటీ కి సంబంధించి ప్రతి రైతును ఆదుకుంటామని, గతంలో సొసైటీలో జరిగిన అవకతవకలను వెలికి తీసి సొసైటీ ఆస్తులను కాపాడతామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతాంగ అభ్యున్నతిని అగ్ర ప్రాధాన్యంగా తీసుకొని,రైతు సంక్షేమానికి అవసరమైన ప్రతి చర్యను వేగవంతం చేస్తుందని చమర్తి జగన్ మోహన్ రాజు గారు తెలియజేశారు.బుధవారం స్థానిక ఏ.బి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు మన్నూరు సొసైటీ చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు మరియు డైరెక్టర్లు బండారు రెడ్డి శేఖర్ గౌడ్ మరియు సింగన పరశురాం నాయుడు నూతన ప్రమాణస్వీకారం చమర్తి జగన్ మోహన్ రాజు చేయించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ సహకార సంఘాలు,రైతుల బలానికి పునాదులని,వాటిని మరింత బలోపేతం చేసి ప్రతి రైతు కుటుంబంలో సుసంపన్నత చేకూరేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.



అదేవిధంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను వినిపించుకోవడమే, కాకుండా వాటికి తక్షణం పరిష్కారం చూపే సమర్థత, నిజాయితీ పక్షపాతం, ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో మూల సూత్రాలు ఈ అభివృద్ధి పథంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములుగా చేసుకుంటూ ముందుకెళ్తామన్నారు. మిగతా 2లో

## అధైర్య పడకండి మేమున్నాం

- అద్దంకి సురేష్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చిన

- తిమ్మాయపాలెం ఎన్నారైలు రూ. 70 వేల ఆర్థిక సాయం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అధైర్య పడవద్దు.. మేమున్నాం.. మీకు కష్టాల్లో తోడు నీడగా ఉంటాం.. అంటూ టిడిపి నాయకులు, రాజు గుంట సర్పంచ్ గుత్తి నరసింహులు, ఇటీవల మృతిచెందిన గట్టుమీదపల్లె,కు చెందిన యువకుడు అద్దంకి సురేష్, ఇంటికి వెళ్లి బుధవారం, ఉదయం ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సురేష్ మృతి చెందిన తర్వాత నరసింహులు ఆ కుటుంబాన్ని పరామర్శించి అప్పట్లో 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ధైర్యం చెప్పారు. మిగతా 2లో





## రాజంపేట విషయంలో జగన్ రెడ్డి తప్పు చేశారు

-ఒప్పుకొని వైసిపి నాయకులు జిల్లా సాధనలో వస్తే అభ్యంతరం లేదు

-వైకాపా నాయకుల్లారా రాజీనామా చేసి రండి కలిసి పోరాడుదాం,,

-రాజంపేటపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే వైసీపీకి రాజీనామా చేసి కలసి రండి

-రాజకీయ లబ్ధి కోసం మరోసారి వైసిపి దీక్షల నాటకం రాజంపేటకు ప్రమాదం

-గత వైకాపా ప్రభుత్వ తప్పిదాలే - రాజంపేటకు శాపంగా మారాయి

-రాజంపేట జిల్లా ఏర్పాటు కోసం జేపీసీ రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం.

-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

2లో

## రైల్వే కోడూరులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కోసం భారీగా ధర్నా



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎన్ టిఆర్ విగ్రహం ఎదుట భారీగా నినాదాలతో రాయచోటి జిల్లా వద్దు, రాజంపేట జిల్లా కావాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు రాజంపేటను జిల్లా చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు మాట మరిచారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబటి రాధాకృష్ణ, చంగయ్య తదితరులు ఆరోపించారు. రాజంపేట జిల్లా కోసం ప్రాణాలైనా అర్పిస్తామని కార్యకర్తలు నినాదాలు చేశారు. రాయచోటి నుండి రాజంపేటకు వెళ్లడానికి ఒక దినం పడుతుందని వారు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా సంఘాలు విద్యార్థులు తదితరులు భారీగా తరలివచ్చారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమనిబంధనలు తప్పక పాటించండి : తనకంటి వేణుగోపాల్ రెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో బుధవారం మండలవిద్యాశాఖ అధికారి వెంకటరమణ, శంకరయ్యల ఆధ్వర్యంలో మండలంలోని ప్రయివేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ ఇండియా, ఏపీ తెలంగాణా విజిలెన్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రయివేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని చూసించారు.జి.ఓ.1 కచ్చితంగా పాటించాలని తెలియజేశారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులనే నియమించాలని తెలిపారు. ఆటస్థలం, వాష్‌రూమ్ పరిశుభ్రంగా ఉంచాలని, తరగతి గదులు తగినంత గాలి వెలుతురు ఉండేలాగా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ,సిఆర్‌పి హరినాథ్, విద్యాసంస్థల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి మేమున్నాం



**(మొదటి పేజీ తరువాయి)** అనంతరం తిమ్మాయపాలెం, గ్రామానికి చెందిన ఎన్నారైలు పురం సురేష్, సింగర సుబ్రహ్మణ్యం మోడం చిరంజీవి, టీం ఆధ్వర్యంలో ఈ సందర్భంగా 70 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కువైట్ లో ఉన్న పురం సురేష్ గట్టుమీద పల్లె, యువకుడి మృతికి విచారం వ్యక్తం చేస్తూ పంపించిన 50 వేల రూపాయలను తన పెదనాన్న పురం రమణయ్య, ఆధ్వర్యంలో రాజు కుంట నరసింహా, టీం ఆ కుటుంబానికి అందజేసింది. అక్కడికక్కడే సింగర సుబ్రహ్మణ్యం కూడా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతి చెందిన సురేష్ తల్లిదండ్రులకు అందించారు. గతంలో అద్దంకి సురేష్, అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్న సమయంలో కూడా పురం సురేష్, కువైట్ నుంచి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా గుత్తి నరసింహులు ,మాట్లాడుతూ బాధల్లో ఉన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి సహకారంతో ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గట్టుమీద పల్లె గ్రామ పెద్దలు యువకులు జనసేన నాయకులతోపాటు మాదాసు నరసింహ, సింగర సుబ్రహ్మణ్యం, తుపాకులు పెంచలయ్య, పురం రమణయ్య, షేక్ రియాజ్, సువారపు నాగేశ్వరరావు, నైనాల వెంకటయ్య,మోడం చిరంజీవి, పురం గోపాలయ్య, కావేరి అవినాష్, అద్దంకి శివ, అద్దంకి మల్లికార్జున, ఎన్ ఆర్ బాజీ, గంగయ్య, శంకరయ్య, సువారపు యువరాజ్, గబ్బి మురళి, మాదినేని రాజా, పవన్ రాజు, చెక్కభజన గురువు సువారపు సుబ్రమణ్యం, గట్టుమీద పల్లె, పెద్దమనిషి సువారపు నాగేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట విషయ్యంలో జగన్ రెడ్డి తప్పు చేశారు



**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేటకు తీవ్ర అన్యాయం చేసి ఇక్కడి ప్రాంత ప్రజల గొంతు కోసిన వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాజంపేట విషయంలో తప్పు చేశారని వైసిపి నాయకులు ప్రకటించి స్వచ్ఛందంగా పార్టీకి పదవులకు రాజీనామా చేసి జేఏసీతో కలిసి ఉమ్మడిగా పోరాడాలని,అలాకాకుండా రాజకీయ లబ్ధి కోసం,వైసిపి డైరెక్షన్లో వైసిపి కండువాలు వేసుకొని మరి దీక్షలు చేస్తే రాజంపేటకు న్యాయం జరగదని,గొంతు కోసినవారే కాపాడమని అరిస్తే అది ఎలా ఉంటుందో వైఎస్ఆర్సిపి నాయకులను చూస్తే అర్థమవుతుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.గత వైకాపా ప్రభుత్వ హయాంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన సందరరేలో లినాటి జడ్పీ చైర్మన్ - నేటి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి రాజంపేట జిల్లా కేంద్రం గురించి ఎందుకు పట్టించుకోలేదని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు విమర్శించారు.బుధవారం రాజంపేట పట్టణంలో పర్యటిస్తూ రాజంపేట జిల్లా సాధన కోసం జాయింట్ అక్షన్ కమిటీ జేఏసీ చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఆయన సందర్శించి సంపూర? మద్దతును తెలియజేశారు.ఈ సందరరేగా అయన మాట్లాడుతూ రాజంపేట జిల్లా సాధన కోసం ఆనాడు వైకాపా నాయకులు పోరాడకుండా నేడు నాలుగు దండలు వేసుకుని ముసలి కన్నీరు కారిస్తే జిల్లా కేంద్రం ఎలా వస్తుందని చమర్తి జగన్ మోహన్ రాజు ప్రశ్నించారు.గత వైకాపా హాయంలో ఉమ్మడి కడప జిల్లా విభజన జరిగిన సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రం చేయడం ఎంతో సులువుగా ఉండేదన్నారు.ఆ దిశగా నాటి జడ్పీ చైర్మన్ నేటి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి,వైకాపా నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని ఘాటుగా విమర్శించారు. రాజంపేట జిల్లా కేంద్రం ఏర్పాటు కోసం చిత్తశుద్ధితో పోరాటం చేయాలని,ఈ ప్రాంత వాసిగా తన సంపూర? సహకారం జేఏసీకి అందిస్తాని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అందరూ కలిసి వస్తే తాను ముఖ్యమంత్రి మరియు మంత్రివర్యులు నారా లోకేష్ అపాయింట్మెంట్ తీసుకుంటానని చమర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ,బిజెపి,జనసేన పార్టీలో ముఖ్య నాయకులు జేఏసీ సభ్యులు విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రైతులకు మేలు చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**అంతకుముందు సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో చమర్తి జగన్ మోహన్ రాజు గారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం వారు మాట్లాడుతూ చమర్తికి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.

**నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: సింగిల్ విండో చైర్మన్ ముల్లగూరీ సుబ్రహ్మణ్యం నాయుడు**

తనకిచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకుంటానని, సొసైటీలో జరిగిన అవకతవకలను గాని, రైతులకు కావాల్సిన అవసరాలను కానీ చిత్తశుద్ధితో పనిచేస్తూ మెరుగైన సేవలు అందిస్తానని సింగిల్ విండో చైర్మన్ ఎం సుబ్రహ్మణ్యం నాయుడు తెలియజేశారు. మన్నూరు సొసైటీలో భారీగా అవకతవకలు జరిగాయని, 40 ఏళ్లుగా సొసైటీ దోపిడీకి గురైందని, ఆ దోపిడీని అరికట్టి ఆస్తులను కాపాడడంతో పాటు, రైతులకు మంచి చేస్తామనీ ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అయితే కడప.. లేదంటే రాజంపేట

**(మొదటి పేజీ తరువాయి)**గాయాలు, కడపతో నడిచాం కడపతోనే ఉంటాం, అమ్మను వదల్లేం కడప ను వదల్లేం, ఒంటిమిట్ట గుండె ఏడుస్తుంది, చేయొద్దు చేయొద్దు - కడపనుదూరం చేయొద్దు, కలపొద్దు కలపొద్దు- రాయచోటిలో కలపొద్దు, మా ఊరు - మా కడప, ఒంటిమిట్ట అంటే కడప కడప అంటే ఒంటిమిట్ట అనే నినాదాలు ఉద్యమానికి ప్రతీకగా నిలిచాయి. ప్రజల ఎటువంటి అంతరాయం లేకుండా క్రమశిక్షణతో, ర్యాలీని విజయవంతం చేశారు. ప్రజలు స్వయంగా వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. వంటకాలు సిద్ధం చేసి పాల్గొనేవారికి అందించడం ద్వారా పోరాటానికి కొత్త శక్తినిచ్చారు. ఇది కేవలం భోజనం మాత్రమే కాదుబీ పోరాటానికి ప్రతీకగా, ప్రజల సంకల్పానికి సహకారంగా నిలిచింది. వంటవార్పు ద్వారా ర్యాలీ, మానవహారం, దీక్షలతో ఏర్పడిన ఉద్యమ బలాన్ని మరింత బలపరిచింది.



**రిలే నిరాహార దీక్షలు - నిశ్శబ్ద శక్తి**

జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన రిలే నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరాయి. ఐదవ రోజు పాటూరు గంగిరెడ్డి, రఘురాం రెడ్డి, గురూజీ వర్మ, మల్లేష్ యాదవ్, షేక్ అమానుల్లా, దేరంగుల రామయ్య, గుర్రంకొండ శ్రీనివాసులు, జలగం వెంకటయ్య, నంద్యాల వెంకటేశు, బాణాలహరి, సుబ్బారెడ్డి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రతినిధులు దీక్షలో పాల్గొని తమ సంకల్పాన్ని వ్యక్తంచేశారు. నిరాహార దీక్షల ద్వారా ఉద్యమానికి నూతన జవసత్వాలు ఏర్పడ్డాయి. ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాక, ప్రజాస్వామ్యంలో ప్రజల సంకల్పాన్ని కూడా తెలియజేసే ఘట్టంగా నిలిచింది.



**జాతీయ రహదారిపై కాసేపు ట్రాఫిక్ అంతరాయం**

ర్యాలీ ఒంటిమిట్ట కోదండ రామాలయం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు జాతీయ రహదారిపై వెళ్ళవలసి రావడంతో కాసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు వెంటనే చర్యలు తీసుకొని ట్రాఫిక్ ను పక్కకు మళ్ళించారు.

**వినతిపత్రాల సమర్పణ**

ర్యాలీ మరియు దీక్షల అనంతరం జేఏసీ ప్రతినిధులు తహసీల్దార్, ఎంపీడీవో, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ఈ పత్రాలలో ఒంటిమిట్ట-కడప అనుబంధం, భౌగోళిక సౌలభ్యం, పరిపాలనా కారణాలు, ప్రజల అవసరాలను స్పష్టంగా వివరించారు. మద్దతు లేకుండా వచ్చిన నిర్ణయాలు కొనసాగరాని విషయాన్ని ప్రతిపాదించడం ద్వారా, ప్రభుత్వం ముందస్తుగా ప్రజా సంకల్పాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. వినతిపత్రాల లో "ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలు కడప జిల్లాలోనే కొనసాగాలి. ఒంటిమిట్ట సిద్ధపటం మండలాలను అన్నమయ్య జిల్లాలో కొనసాగించదలిస్తే రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలి."

**తుది సంకల్పం - ఒంటిమిట్ట కడపలోనే కొనసాగాలి**

ఇంతవరకు జరిగిన అన్ని ర్యాలీలు, మానవహారాలు, వంటవార్పు, దీక్షలు మరియు వినతిపత్రాల సమర్పణ ఒంటిమిట్ట-కడప అనుబంధం భౌగోళిక, చారిత్రక, పరిపాలనా కారణాలవలన మారలేనిది అని స్పష్టంగా తెలియజేశాయి. ఈ ఉద్యమం ఎటువంటి నోటిఫికేషన్‌తో, జిల్లాల పునర్విభజనతో ప్రభావితం కాకుండా, ఒంటిమిట్ట-కడప బంధాన్ని రక్షించడమే ప్రధాన సంకల్పం అని నిరూపించింది. ఒంటిమిట్ట అంటే కడప కడప అంటే ఒంటిమిట్ట అన్న నినాదం ఒక్క మాటలో కాదు, ప్రతి కార్యకలాపంలో, ప్రతి నిర్వహణలో, ప్రతి ర్యాలీలో భాగమైంది. ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి , ఒంటిమిట్టఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి సాలాబాద్ బుజ్జి, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, ఎస్వీ రమణ , లాయర్ రామదాసు, బొడ్డే వెంకటరమణ, బొడ్డేలక్ష్మీనారాయణ, కుడమలూరు రమణ, మీనిగ వెంకటరమణ, సుంకేసుల భాష, ఈశ్వరయ్య, శ్రీహరి, గజ్జల శ్రీనివాసరెడ్డి, డాక్టర్ జిలాని, డాక్టర్ శివకుమార్, కోనరాజుపల్లిపల్లి భాష, వెంకటరెడ్డి, రాజారెడ్డి, వీరాంజనేయరెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య, లక్ష్మీనారాయణ రెడ్డి, ఉన్నది ఒక్కటే పల్లి వెంకటసుబ్బయ్య (బ్యాంక్ ) ప్రతాపరెడ్డి , శివారెడ్డి, రామ్మూర్తి రెడ్డి, శరత్ రెడ్డి, కదిరి చంద్రపాల్. చిన్న బాబు. బి లక్ష్మీ నరసయ్య. బొడిచర్ల శ్రీనివాసులు, నరవక్కటి పల్లి మాజీ ఎంపీటీసీ నరసింహ. మైనార్టీ అధ్యక్షుడు షేక్ గఫూర్‌ఖాన్. మౌలాలి, గ్యాస్ బాబయ్య, రాజశేఖర్ యాదవ్, శెట్టిపల్లి నరసింహులు, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలి

### -రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి



నందలూరు మేజర్ న్యూస్: రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి బుధవారం నాడు పార్లమెంట్ సమావేశాలలో విద్యా శాఖ మంత్రి ని ప్రభుత్వ పాఠశాల కి సంబంధించిన ప్రశ్నలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 14 సంవత్సరాల వయసు గల పిల్లల నమోదు 2022 వ సంవత్సరం లో 70.8 శాతం నుంచి 2024 సంవత్సరం లో 61.80 తగ్గింది అని అడిగారు ,పాఠశాలల్లో మౌలిక నవీకరణలు మరియు మధ్యాహ్న భోజనం వంటి పథకాల మూల్యాంకనం మరియు క్షీణతను తగ్గించడానికి ప్రభుత్వం ప్రతిపాదించిన విధాన చర్యలు వాటి వివరాలను తెలియజేయాలని కోరారు. వీటిపై విద్యా మంత్రిత్వ శాఖ లో రాష్ట్ర మంత్రి జయంత్ చౌదరి స్పందించి వివరణ లిఖిత పూర్వకంగా ఇవ్వడం జరిగింది.

## చిత్తూరు రామాంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ జిఎత్తు రాజులకు శ్రద్ధాంజలి ఘటించిన బత్యాల



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్: రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు బుధవారం చిత్తూరు నగరం రాంనగర్ కాలనీ రాజారెడ్డి వీధి నివాసి అయిన నాకు మంచి శిష్యుడు, రామాంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ జి ఎత్తురాజులు దశదిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుపాకుల పెంచలయ్య పార్థివదేహానికి నివాళు లర్పించిన బత్యాల



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్: రైల్వేకోడూరు మండలంలోని బొజ్జవారిపల్లి గ్రామనివాసి తుపాకుల పెంచలయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మావిళ్ల సుబ్రమణ్యం, సర్పంచ్ మావిళ్ల సుబ్బయ్య, మావిళ్ల సుబ్బరాయుడు, తుపాకుల సుధాకర్, కొమ్మా నాగేంద్ర, మావిళ్ల చంగల్రాయుడు, వెంకటేష్, జోగినేని మల్లికార్జున ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఆర్ పీ సి ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలం నందు హెచ్ ఆర్ పీ సి కడప ఉమ్మడి జిల్లాల చైర్మన్ వి. దేవిడ్ కల్యాణి రాజ్ మరియు ప్రతినిధులు ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం వేడుకలు నాగిరెడ్డిపల్లి డిఎంసి రోడ్డు ప్రాంతీయ కార్యాలయం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ అంబేద్కర్ చిత్ర పటానికి నివాళి అర్పించారు. అనంతరం మానవ హక్కుల పరిరక్షణ కోసం మనం అందరం కలసి కట్టుగా పనిచేయాలని చైర్మన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ చైర్మన్ వీరబల్లి జై కుమార్ రెడ్డి అన్నమయ్య జిల్లావిజిలెన్స్ చైర్మన్ గోపినేని ప్రసాద్ అలానే గుంతకల్ రైల్వే కన్సల్టెంట్ నెంబర్ మెంబర్. రాచూరి మురళి, నాగరాజు సాయి వెంకటేష్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపండి

### -కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన వైసీపీ ఎంపీల బృందం



నందలూరు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్థాపించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యల పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ పేరుతో భారీ ర్యాలీలు, ఉద్యమాలు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఈ నిర?యాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీల బ్ృందం బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ ని కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ భేటీలో వైసీపీ పార్లమెంటరీ పార్టీ లీడర్ వైవి. సుబ్బారెడ్డి, వైసీపీ లోక్‌సభ ఫ్లోర్‌లీడర్ పీవి మిథున్ రెడ్డి , రాజ్యసభ ఫ్లోర్ లీడర్ పిల్లి సుభాష్ చంద్ర బోస్,రాజ్యసభ ఎంపీలు మేడా రఘునాథ రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, గొల్ల బాబు రావు, లోక్ సభ ఎంపీలు మద్దిల గురుమూర్తి, గుమ్మా తనూజా రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు టిడిపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, దీనివల్ల పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్య అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీల భూములను తక్కువ ధరలకు ప్రైవేటు సంస్థలకు లీజ్ ఇవ్వాలనే ఆలోచనలు కూడా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని, ఇదే సమయంలో ప్రభుత్వ వైద్య సేవలలో నాణ్యత లోపించి, సామాన్య ప్రజలకు వైద్యం దూరమవుతుందని వారు పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 17 కొత్త మెడికల్ కాలేజీలలో 7 ఇప్పటికే పూర్తి చేసి, పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం ఎంపీలు మంత్రికి గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర?యాలు రాష్ట్రంలో వైద్యుల కొరత సృష్టించి, ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను దెబ్బతీసేలా ఉన్నాయని వారు తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజల ఆందోళన వ్యక్తమవుతున్నదని, ఇప్పటివరకు ఒక కోటి కంటే ఎక్కువ సంతకాలు సేకరించబడినట్లు ఎంపీలు వివరించారు. ఈ సంతకాలను రాష్ట్ర గవర్నర్‌కు ఈ నెల 17వ తేదీన సమర్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వకూడదనే ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ, ఈ నిర?యాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలంటూ వైఎస్సార్సీపీ ఎంపీలు కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు.

## వాజపేయి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - బిజెపి నాయకులు నరసింహా రెడ్డి,సాయి లోకేష్ పిలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఈనెల 14వ తేదీ అనగా (ఆదివారం) మదనపల్లెలో భారతరత్న,మాజీ ప్రధాని అటల్ బిహారీ విగ్రహావిష్కరణను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి,జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సొసైటీ కాలనీ నందు గల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్,బర్నేపల్లి నాగరాజు,పూల నాగరాజులతో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర అధినాయకత్వం అటల్ – మోదీ సుపరిపాలన యాత్రకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా దేశంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అటల్ బిహారీ వాజపేయి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 11వ తేదీన ధర్మవరంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ యాత్ర ప్రారంభ మవుతుందని, ఈనెల 14వ తేదీన మదనపల్లె పట్టణం అన్నమయ్య సర్కిల్ వద్ద విగ్రహావిష్కరణ ఉంటుందని అనంతరం టిప్పు సుల్తాన్ మైదానంలో భారీ సభ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్,కేంద్ర మంతులు కిషన్ రెడ్డి,శ్రీనివాసవర్మ,మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,శాసనమండలి డిప్యూటీ చైర్పర్సన్ జకీయా ఖానం,రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్,మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాతోపాటు వివిధ నియోజక వర్గాల కూటమి పార్టీల ఎమ్మెల్యేలు,ప్రముఖులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. పండుగ వాతావరణంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజక వర్గాల నుండి బిజెపి,టిడిపి,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారి పిలుపునిచ్చారు.

## ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

పీలేరు, మేజర్ న్యూస్: మనిషిగా మీకున్న హక్కులు ఏమిటో మీకు తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరి పైన ఉంది. ప్రతి మనిషి మనిషిగా జీవించడానికి కొన్ని హక్కులు ఉండాలి. ఇందులో జాతి, భాష, కుల, మతాలకతీతంగా మనిషిగా జీవించే హక్కు కలిగి ఉండడమే ప్రధాన ఉద్దేశ్యం. ఈ రోజు మానవాళి అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకొంటోంది. మానవ హక్కుల పరిరక్షణకు, హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగాల్సిన కృషికి గుర్తుగా ఈరోజును మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచమంతా జరుపుకుంటున్నామని ఏపీజీవోఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు కిల్లా విజయకుమార్ అన్నారు. ఎండిపిఎస్ ఉమ్మడి జిల్లాలాల ఇన్చార్జ్ పురుషోత్తం మాట్లాడుతు మానవ హక్కుల పట్ల నిర్లక్ష్యం, తిరస్కారాలు క్రూరమైన దుష్కృత్యాలకు కారణమయ్యాయి. ఇవి మానవాళి అంతరాత్మకు గాయం చేశాయి. భావప్రకటనా స్వేచ్ఛ, విశ్వాసాల విషయంలో స్వేచ్ఛ, భయం నుంచి, లేమి నుంచి విముక్తిని పొందే స్వేచ్ఛ ఉన్న ప్రపంచాన్ని ఆవిష్కరించుకోవడం ప్రజలందరి అత్యున్నత ఆకాంక్ష. నిరంకుశత్వానికి, అణచివేతకు వ్యతిరేకంగా మనుషులు చిట్టచివర మార్గంగా తిరుగుబాటును ఆశ్రయించకుండా ఉండాలంటే మానవ హక్కులను చట్టబద్ధ పాలన(రూల్ ఆఫ్ లా)తో రక్షించాలి అన్నారు. దేశాల మధ్య స్నేహ సంబంధాలు అభివృద్ధి చెందేలా ప్రోత్సహించటం అవసరం. ఐక్యరాజ్యసమితి ప్రజలు ఈ పత్రంలో ప్రాథమిక మానవ హక్కులపై, మానవ గౌరవంపై, విలువపై, స్త్రీ,పురుషుల సమాన హక్కులపై తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు వీరు విస్తృత స్వాతంత్ర్యంలో సామాజిక ప్రగతిని, ఉత్తమ జీవన ప్రమాణాలను పెంపొందించటానికి సంకల్పించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ సద్దల రామచంద్ర, చప్పిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మిట్స్ యూనివర్సిటీని సందర్శించిన పాలిటెక్నిక్ విద్యార్థులు

– ల్యాబొరేటరీలు,పరిశోధనా విభాగం,సాంకేతిక వసతులు పరిశీలన




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీని పలమనేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళా కళాశాల మరియు కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యొక్క ఈసీఈ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్) మరియు ఈఈఈ (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్) విభాగాల విద్యార్థులు యూనివర్సిటీ విజిట్ లో భాగంగా సందర్శించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ పర్యటనలో విద్యార్థులు యూనివర్శిటీలోని అత్యాధునిక ల్యాబొరేటరీలు,పరిశోధనా విభాగాలు మరియు సాంకేతిక వసతులను సందర్శించడం ద్వారా వారు పరిశ్రమలో జరుగుతున్న నూతన మార్పులు,రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ పద్ధతులు మరియు ప్రాక్టికల్ ఇంజనీరింగ్ నైపుణ్యాల గురించి లోతైన అవగాహన పొందారని తెలిపారు. ఇలాంటి సందర్శన ద్వారా ఉన్నత విద్య అయిన బీటెక్ మరియు ఎంటెక్ కోర్సులు ఎలా ఉంటాయో ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభిస్తుందని,కాలేజీ క్యాంపస్ వాతావరణం,విద్యార్థి జీవితం మరియు కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసి ఉన్నత విద్య పట్ల ఆసక్తి పెరుగుతుందని ప్రభుత్వ పాలిటెక్నిక్ సీనియర్ లెక్చరర్ దీప తెలిపారు.పరిశ్రమ -అకాడమీ సంబంధాలు, ప్లేస్‌మెంట్లు,ఇంటర్న్‌షిప్ అవకాశాల గురించి తెలుసుకోవడం ద్వారా కెరీర్ ప్లానింగ్ మరింత బలపడుతుంది.అదేవిధంగా ప్రాజెక్టులు, ప్రెజెంటేషన్లు వంటి కార్యక్రమాలను చూసి కమ్యూనికేషన్,టీమ్‌వర్క్ వంటి వ్యక్తిగత నైపుణ్యాలపై అవగాహన పెరుగుతుంది.ఈ పర్యటనలో యూనివర్సిటీ అధ్యాపకులు మరియు సాంకేతిక నిపుణులు విద్యార్థులకు అనేక ఉపయోగకరమైన వివరాలను తెలియజేశారు.ఈ యాత్ర విద్యార్థుల పరిశ్రమ అవగాహనను పెంచి,వారి ఇంజనీరింగ్ రంగంలోభవిష్యత్తుఅభివృద్ధికిదోహదపడు తుందని ప్రభుత్వ పోలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ రాజశేఖరన్,డాక్టర్ పవన్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్-అడ్మిషన్స్ డాక్టర్ వి.మారుతీ ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోనే ఉంచాలి

భాకరాపేటలో మొదటిరోజు రిలే నిరాహార దీక్షలు



**సిద్ధవటం, మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో బుధవారం ఉదయం మొదటిరోజు రిలే నిరాహార దీక్షలు మొదలయ్యాయి రాయచోటి మాకొద్దు కడప మాకు ముద్దు అంటూ రిలే నిరాహార దీక్ష వేదిక వద్ద నినాదాలు చేశారు.మొదటిరోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు కాడే శ్రీనివాసులు నాయుడు, ప్రతాప్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, సామర్ల సిద్దయ్య, ఏకుల రాజేశ్వర్ రెడ్డి, గిరియం బాల నరసింహులు, పద్మావతి స్వీట్ బేకరీ సెల్వం , సామర్ల సిద్ధయ్య, బాలినేని సుబ్బరాయుడు,నాగం రామక ృష్ణా రెడ్డి, షేక్ ఇమామ్ భాష, మొదటిరోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వ్యక్తులు వారు మాట్లాడుతూ ఒకప్పుడు సిద్ధవటం మండలం జిల్లా కేంద్రంగా ఉన్నదని ఈ సిద్ధవటంలో ఉన్న జిల్లా కేంద్రాన్ని కడపకు తరలించడం జరిగింది.అప్పటినుండి సిద్ధవటం మండలానికి కడపకు అవినాభావ సంబంధాలు ఉండేవి ఇప్పటివరకు సిద్ధవటం మండలం కడప జిల్లాలోనే ఉండేది ఇటీవల సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడానికి గత నెలలో గెజట్ నోటిఫికేషన్ రావడంతో మా మండలం నుండి అన్నమయ్య జిల్లా రాయచోటికి వెళ్లాలంటే మాకు దాదాపు 100 కిలోమీటర్లు ఉంటుందని, కావున రాయచోటికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడతామని మా సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోని ఉంచాలని వారు తెలిపారు. అలాగే ఆంధ్ర భద్రాచలంగా పిలవబడే ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి కళ్యాణం ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరుగుతాయిని ఎప్పటినుండో ఈ రెండు మండలాలు కడప జిల్లాలో ఉండేటివి అని వారు తెలిపారు.రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు, వారు మాట్లాడుతూ సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోనే ఉంచాలని వారు తెలిపారు. సిద్ధవటం నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ సిద్ధవటం వంటిమిట్ట మండలం కడప జిల్లాలో ఉంచాలని వారు తెలిపారు. జనసేన పార్టీ నాయకులు అతిగారి కృష్ణ మాట్లాడుతూ ఒంటిమిట్ట సిద్ధవటంమండలాలనుకడప జిల్లాలోని ఉంచాలని లేనిపక్షంలో రాజంపేట జిల్లా కేంద్రంగా చేయాలని అట్లుచేసినయెడలరెండుమండలాలు రాజంపేటలో కలపాలని జిల్లా కేంద్రంగా రాజంపేట రాని పక్షాన రెండు మండలాలను కడపలో కలపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ సమస్యలు తీసుకెళ్తానని వారు తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ మాట్లాడుతూ సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలో



ఉంచాలని వారు తెలియజేశారు మాజీ మార్కెట్ యార్డ్‌చైర్మన్‌జవహర్ భాష మాట్లాడుతూ సిద్ధవటం మండలానికి ఎంతో చరిత్ర కలిగిన మండలమని సిద్ధవటం కోట ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రాలు సిద్ధవటంలో ఉన్నావని అలాగే ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం ఎంతో పవిత్రతకలిగినదేవస్థానం ఒంటిమిట్ట మండలంలో ఉందని ఈ రెండు మండలాలను గతంలో మాదిరిగా కడప రెవిన్యూ డివిజన్లో ఉంచాలని వారు తెలియజేశారు. భాకరాపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామ పంచాయతీ సర్పంచి తూర్ర చిన్నక్క, పెద్దపల్లి ఎంపీటీసీ, నాగం రమాదేవి కొత్తమద్ది వెంకటసుబ్బయ్య (కేవీ ), ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ ప్రతినిధి బొడ్డే లక్ష్మీనారాయణ నాయుడు సుబ్బరామిరెడ్డి , మామిడి సుబ్బారెడ్డి, గాలి సుబ్బయ్య యాదవ్, ఈశ్వర్ రెడ్డి, మండల స్థానిక నాయకులు, వందలాది మంది పాల్గొన్నారు.




# నీలకంఠ రావు పేటలోపొలం పిలుస్తోంది కార్యక్రమం

**రామాపురం, మేజర్‌న్యూస్ :** రామాపురం మండలం ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి జెడిఏ శివ నారాయణ రామాపురం మండలంలో నీలకంఠరావుపేట గ్రామం నందు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జేడీఏ మాట్లాడుతూ ప్రతి ఒక రైతు కూడా ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులు మాత్రమే తినాలని అలా తినడం వల్ల ఆరోగ్యాలు బాగుంటాయని తెలియజేశారు. కనీసం ఒక్కొక్క రైతు అర ఎకరాయిన ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలిపారు. ఏ ఓ




నాగమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ క్రాప్ నమోదు చేసుకుంటే అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలియజేశారు. ఉప సర్పంచ్ మహమ్మద్ భాషా మాట్లాడుతూ రైతులందరూ బిందు సేద్యం చేయాలని నీటి వసతి తక్కువ కనుక అందరూ ఉన్న నీటిని ఉపయోగిం చుకొని ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలియజేశారు. మండల మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ నీలకంఠరావుపేట గ్రామాన్ని కొత్తగా నేషనల్ మిషన్ ఫర్ నాచురల్ ఫామింగ్ క్రింద తీసుకోవడం జరిగిందని ఇక్కడ రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళించేందుకు ఇక్కడ ఒక ఐసిఆర్‌పి నియమించి వారి ద్వారా ఈ గ్రామంలో ఉన్న రైతులందరినీ ప్రక ృతి వ్యవసాయం లోకి తెస్తామని తెలియజేశారు. జిడిఏ ఫీల్డ్‌లో వేసినటు వంటిఉద్దిపొలాన్నిచూసిచాలాబావుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో వీఏఏ,రామాపురం మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

– మదనపల్లి జిల్లా అభివృద్ధి,మార్కెట్ యార్డ్ స్థల సేకరణపై చర్చ



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మంగళవారం రాత్రి అమరావతిలో మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది.అలాగే సీఎంకు నెమలి ప్రతిమను అందించి,శాలువాతో సన్మానించారు.ఇందులో భాగంగా నూతనంగా కొత్త ఏడాది నుండి అందుబాటులోకి రానున్న మదనపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ కార్యాలయాల భవనాలు,అధికారులకు వసతి సౌకర్యాలు,మదనపల్లి జిల్లా అభివ ృద్ధి గురించి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.అదేవిధంగా జిల్లాస్థాయి అధికారుల భవనాల గురించి,టమోటో మార్కెట్ యార్డ్ స్థలం సేకరణపైన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి వినతి పత్రం అందజేశారు.అదే క్రమంలో మదనపల్లి పట్టణ అభివ ృద్ధి,మౌలిక సదుపాయాలు కల్పన,రహదారులను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతపైన ముఖ్యమంత్రికి తెలియజేయడం జరిగిందన్నారు.

# తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శిగా నంద కిషోర్ నాయుడు




**రామాపురం, మేజర్ న్యూస్ :** రామాపురం మండల టిడిపి తెలుగుయువత ప్రధాన కార్యదర్శిగా కిషోర్ నాయుడు ను నియమించడం జరిగింది . ఈ సందర్భంగానందకిషోర్ నాయుడు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా నియమించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి,ఆయన సోదరులు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డికివారి మేనల్లుడు మౌర్యా రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసినారు.

# రాష్ట్ర మైనార్టీ ప్రముఖులను కలిసిన నాగూర్ వలి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని మైనార్టీ ప్రముఖులను మదనపల్లి పట్టణానికి చెందిన ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.విజయవాడలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూ ఖ్ షుబ్లీ,రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ బాషా,రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ హాజీ కె.నాగూల్ మీరాలని కలిసి శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఇందులో భాగంగా మైనార్టీల సంక్షేమం,అభ్యున్నతికి ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశంపై చర్చించారు.రాష్ట్రంలో ఉర్దూ బాషా అభివ ృద్ధికి,హజ్ యాత్రికలకు కల్పించాల్సిన సౌకర్యాలు,దూదేకులను అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక చొరవ చూపాలని నాగూర్ వల్లి వారిని కోరారు .రాష్ట్రంలోనికూటమిప్రభుత్వం,ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు దూదేకుల అభ్యున్నతికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని,హజ్ యాత్రలకు గతంలో కంటే రెట్టింపు సౌకర్యాలు కల్పిస్తున్నారని,ఉర్దూ భాష అభివ ృద్ధికి విశేష క ృషి చేస్తున్నారని తెలిపారున్నారు.భవిష్యత్తులో వీటిని మరింత పటిష్టం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.అదేవిధంగా మదనపల్లి జిల్లా, నియోజకవర్గం అభివృద్ధి,మైనార్టీల సంక్షేమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి చేపడుతున్న కార్యక్రమాలను,సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న తీరును వారికి వివరించగా ప్రత్యేకంగా ప్రశంసించారన్నారు.

సూర్య
www.suryaa.com



# పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్



### 5 లకే నాణ్యమైన భోజనం - అన్నా క్యాంటీన్ పరిశీలించిన చమర్తి

**రాజంపేట,మేజర్‌న్యూస్:** పేదవాడి ఆకలి తీర్చే మంచి పనిని ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ద్వారా నిర్వహిస్తుందని, ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించడం పేదలకు ఎంతో మేలు కలిగిస్తుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం అన్నా క్యాంటీన్ నందు పేదల కోసం అందించే ఆహారం నాణ్యతలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా, రుచిగా శుచినీ తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం 5 రూపాయలకే అల్పాహారం మరియు భోజన సదుపాయం కల్పిస్తుందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్లలో భోజనానికి ఎలాంటి సమస్యలు





లేకుండా చర్యలు చేపడుతు న్నామన్నారు. అదే విధంగా ఎంతమందికి టోకెన్లు ఇస్తున్నారు, భోజనంనాణ్యతఎలాఉంది,ఏమైనా లోపాలు న్నాయా వంటి వివరాలను నిర్వాహక సిబ్బందిని అడిగి చమర్తి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలుఅభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు

**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :** మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్సై రవీంద్రబాబు పేర్కొన్నారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం ఏపీ మోడల్ స్కూల్లో క్రైమ్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాటాడుతూ 9 10 ఇంటర్మీడియట్ లో విద్యార్థి మత్తు పానీయాలకు అలవాటు పడితే జీవితము సర్వనాశనం అవుతుందన్నారు తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను చదివించుకోవాలని ఎంతో తపన పడుతూ ఉంటారండి విద్యార్థులు మాత్రం చెడ అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసు



కుంటున్నారని ఆయన అన్నారు చాలా మంది ఇంటర్మీడియట్ బాలికలు కళాశాలకు సకాలంలో వచ్చి చదువుకోరన్నారు ఆటో డ్రైవర్లు ఆకతాయిలు మాటలకు దూరంగా ఉండాలన్నారు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు అంతేకాకుండా చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేసుకుంటే చట్టరీత్యా నేరమన్నారు చదువులకు చెడు అలవాటులకు దూరంగా ఉన్నప్పుడు తల్లిదండ్రులు చిన్న వయసులోనే వివాహాలు చేస్తున్నారని ఈ చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు సెల్ ఫోన్లు ఎక్కువగా ఉపయోగించడం ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ ఫేస్బుక్ వీటికి దూరంగా ఉండాలన్నారు సెల్ ఫోన్ వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరాల రమేష్ వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ అధ్యాపకులు రాజశేఖర్ శివశంకర్ రెడ్డి నాగయ్య క్రైమ్ టీం పీరమ్మ గీత ,సాగర్ రెడ్డి , శంకర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# చిట్వేలి ఎన్సిసి క్యాడెట్లు ఫ్లాగ్ డే విరాళాల సేకరణ



### దేశ రక్షకుల కోసం మన వంతు సహకారం

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** 30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి కమాండింగ్ అధికారి ఆదేశాల మేరకు బుధవారం,చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్, ఆధ్వర్యంలో ఫ్లాగ్ డే సందర్భంగా ఎన్సిసి క్యాడెట్లు స్వచ్ఛంద విరాళాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మొదట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి దుర్గరాజు, ఎన్సిసి క్యాడెట్లుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కొరకు కవచంగా ఏర్పడి ఉన్న సైనికులకు విరాళాలు విరివిగా అందించాలని తెలియజేశారు. ట్రూఫ్ ఎన్సిసిఅధికారి పసుపుల రాజశేఖర్, మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న సైనికుల సంక్షేమం ఆర్మ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ, సైనికుల త్యాగానికి గుర్తుగా ఇస్తున్న ఈ విరాళం ఎంతో విలువైనదని, సేకరించిన విరాళాలను జిల్లా సైనిక సంక్షేమకార్యాలయానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాల నుండి మొదలై కొత్త బస్టాండ్, పాత బస్టాండు మీదుగా వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీతోపాటు విరాళా లను ప్రజల నుండి, వివిధ కార్యాలయలలోని అధికారుల నుండి సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, మండల అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రం సాధకుడికి పాలాభిషేకం



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** చిన్నమండ మండల కేంద్రంలోని టీ సాగిబండ లో మండల టిడిపి అధ్యక్షుడు మూవీ రెడ్డప్ప సూచనల మేరకు మండల నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మరియు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర రవాణా క్రీడా మరియు యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి బుధవారం గ్రామ సచివాలయం నందు తెలుగుదేశం మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు అందరూ కలిసి పాలాభిషేకం చేయడం జరిగినట్లు మండల తెలుగుదేశం నాయకులు అర్షద్ ఆనంద్ రెడ్డిలో రెడ్డి కలిసి అందరూ పాలాభిషేకం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్షద్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా అను నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే నాయ కుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అని కొనియాడారు ఎన్నికల సమయంలో జిల్లా కేంద్రాన్ని తరలిపోకుండా రాయచోటిని కొనసాగిస్తానని అప్పట్లో హామీ ఇచ్చారు చెప్పిన మాట ప్రకారం తప్పకుండా ప్రజల ఆకాంక్ష ధ్యేయంగా పట్టుబట్టి రాయచోటిని జిల్లా కేంద్రంగా నిలబెట్టడంలో ఆయన కృషి ఎంతో ఉందని చెప్ప వచ్చుఇందులో భాగంగా కృతజ్ఞతా బి వందనముతో మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముగ్గురి మంత్రుల ఫోటోలు తాగబండ గ్రామ ప్రజలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మూగి రెడ్డప్ప ఆధ్వర్యంలో ఘనంగా ఘనంగా పాలాభిషేకం చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆనంద రెడ్డి కార్తీక్ రవినాథరెడ్డి గ్రామ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి బాబు హరినాద్ రెడ్డి అక్రమ్ శివారెడ్డి ఎక్స్ ఎంపీటీసీ నాగరాజా బాబు హరినాథ్ రెడ్డి అస్లాం వెంకటాద్రి దేవా శివకుమార్ వెంకటరామిరెడ్డి రామన్న రాజేంద్ర ఖాదరవల్లి ఖాదర్ బాషా టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాలాభిషేకం చేసినట్లు మండల నాయకులు తెలిపారు.

## తపస్య పాఠశాలలో ఘనంగా ఆహారోత్సవం



**కలికిరి మేజర్‌న్యూస్ :** కలికిరి మండలం కే రెడ్డివారిపల్లిలో గల తపస్య పాఠశాలనందు కరస్పాండెంట్ ఎం రామాంజులునాయుడు మరియు క్యాంపస్ ఇంచార్జ్ ఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఆహారోత్సవం ఘనంగా నిర్వహించారు. 160 రకాల ఆహార పదార్థాలతో ఆవరణమంతా ముస్తాబు చేశారు. ఈసందర్భంగాకరస్పాండెంట్ రామాంజులు నాయుడు మాట్లాడుతూ, మానవ జీవనంలో ఆహారం ముఖ్య పాత్ర వహిస్తుందని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆహారపు గొప్పతనాన్ని వివరించారు. ఇంచార్జి శివప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రస్తుతం మారుతున్న మన సమాజంలో ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆహారపు విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల వంటలు, వాటిలో గల పోషకాలను గురించి వివరించారు. విద్యార్థినీ విద్యార్థులందరూ ఉత్సాహంగా తమకి నచ్చిన వంటకాలను తీసుకుని వచ్చారు. కొందరు ఉపాధ్యాయులు శాఖాహారం మరికొందరు మాంసాహారం చేసుకుని వచ్చి తోటి మిత్రులు అందరితో కలిసి విందు భోజనం చేశారు. కుల మతాలకతీతంగా అందరూ కలిసి పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవి, ప్రేమాలత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ములకలచెరువు ఎస్టియు అధ్యక్షులుగా ఖాదర్ వలి

### ప్రధాన కార్యదర్శిగా జయరాం రెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు ఎస్టియ కార్యాలయంలో బుధవారం ఎస్టియ మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ఎస్టి యు మండల అధ్యక్షులుగా ఖాదర్ వలి, మండల ప్రధాన కార్యదర్శిగా పి.జయరాంరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా రహంతుల్లా,గౌరవ అధ్యక్షులుగా కట్టా రమణప్ప,గౌరవ సలహాదారులుగా జి.శంకరప్ప ఎన్నికైనారు. ఈ సమావేశములో జిల్లా ఉపాధ్యక్షులు జి.అమరనాథ రెడ్డి,రాజారెడ్డి,కే.శ్రీరాములు,పి.కృష్ణా రెడ్డి,నౌషాద్,మల్లికార్జున భాస్కర్ రెడ్డి,రామాంజులు, ఈశ్వరయ్య,శ్రీధర్ బాబు పాల్గున్నారు. వీరి ఎంపిక పట్ల ములకలచెరువు ఎస్టియు నాయకులు జి .అమరనాథ్ రెడ్డి, శ్రీరాములు,ఖాదర్ వలి,నౌషాద్, ప్రభాకర్రెడ్డి,గంగాద్రి,రాజారెడ్డి,శ్రీనివాసులు,ఉమ్మడి రమణ,రహంతుల్లా, కృష్ణారెడ్డి, మల్లికార్జున,భాస్కర్ రెడ్డి, ఈ.రామకృష్ణ, కె.ఆర్ మంజులమ్మ, కే.శ్రీనివాసులు,కొట్టాల రాజ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## గంగనేరు రాచపల్లిలో క్రైమ్‌పై అవగాహన సదస్సు

**రామాపురం, మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గంగనేరురాచపల్లి నందు జరిగిన సమావేశంలో లక్కిరెడ్డిపల్లె సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి రామాపురం సబ్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ కొండారెడ్డి మాట్లాడుతూ. సైబర్ నేరగాళ్ల గురించి ఎవరైనా మీకు ఓటిపి వచ్చింది నెంబర్ చెప్పండి బ్యాంకు నెంబర్ చెప్పండి అని అడిగిన ఎడల మీరు పోలీసు వారికి తక్షణమే ఫిర్యాదు చేయవలెను అంతేకాకుండా. జూదం . కోడి పందెంఎక్కడైనా ఆడినచో మాకు సమాచారంఇవ్వాలని కోరారుబాల్య వివాహాలు నేరమని ప్రజలుచెప్పారు. ఎస్ఐ మాట్లాడుతూ ఆక్సిడెంట్ గురించి ఊర్లనందు బెల్ట్ షాపులుపెట్టిన. గుట్కా. మత్తు పదార్థాలు అమ్మిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపైకఠినచర్యలుతీసుకోబడినదిఆయన చెప్పడం జరిగింది. అంతేకాకుండా ప్రజలుపండుగకువచ్చినప్పుడు బంగారం ధర ఎక్కువగా ఉన్నప్పుడు గుండెల్లో భద్రంగా భద్రపరచుకొని వీధుల్లో జాగ్రత్తగా ఉండాలని కొత్తవారు ఎవరైనా కనిపించిన వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



# మానవత ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత పరీక్షలు




**సుండుపల్లి మేజర్‌న్యూస్** : మండల ప్రాథమిక పాఠశాల టి సుండుపల్లి నందు మానవత టి సుండుపల్లె ఆధ్వర్యంలో స్కంద డెంటల్ వారి సహకారంతో డాక్టర్ ఎం ఉదయ్ కాంత్ దాదాపు 90 మంది విద్యార్థులకు దంతపరీక్షలునిర్వహిం ప్రతి ఒక్క విద్యార్థికి పేస్టు బ్రష్ ఉచితంగా ఇవ్వడం జరిగింది అలాగే ఏ విధంగా బ్రష్ చేసుకోవాలి దంతముల ఆరోగ్యం గురించిచక్కగా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మానవత కన్వీనర్ కృష్ణంరాజు అధ్యక్షులు లక్ష్మీ నాయుడు ఆర్థిక కార్యదర్శి నరసింహ సీనియర్ డైరెక్టర్ రవీంద్ర నాథ్ రెడ్డి ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్ కో చైర్మన్ నాగేశ్వర ఇంకా మానవతా సభ్యులు ప్రకాష్ నాయక్ నారాయణ నాయక్ సూరిపాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# లక్కినాయనపల్లెకి చెందిన వ్యక్తి అదృశ్యం

– ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఆరాటం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : తెట్టు పంచాయితీ మేకలవారిపల్లె (లక్కినాయనపల్లె)లో నివాసముండే చిక్కె వెంకటరమణ అదృశ్యమయ్యాడు. ఆయన ఆచూకీకోసంకుటుంబ సభ్యులు ఆరాటపడుతున్నారు. ఈ సంద ర్భంగా బుధవారం వెంకటరమణ కుమారుడు చిక్కె అశోక్ మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం మా నాన్న ఇంటి నుండి వెళ్లాడని,రెండు మూడురోజులైనా తిరిగి ఆయన ఇంటికి రాకపోవడంతో బంధువులు,తెలిసిన వారి ఇళ్లల్లో వెతికామన్నారు. అయినప్పటికీ మా తండ్రి ఆచూకీ లభించలేదని,దీంతో మా కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నార న్నారు. ఎక్కడికి వెళ్లాడో ఏమయ్యాడో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 50 సంవత్సరాలు వయసు కలిగి ఎరుపురంగులో ఉంటాడని,ఎవరికైనామా తండ్రి ఆచూకీ తెలిస్తే 7483814578, 8310772569 అనే మొబైల్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆయన రాక కోసం మా కుటుంబ సభ్యులంతా ఎదురుచూస్తున్నారని వెల్లడించారు.

# రాజంపేట జడ్పీ బాలికోన్నత పాఠశాలను సందర్శించిన సమగ్ర శిక్షా ఏపీసి అనురాధ



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** జట్టి జట్టి బాలికొన్నత పాఠశాల కు ప్రధాన మంత్రిస్కూల్ ఫార్ రైసింగ్(పి యం శ్రీ) ఇండియా కింద మంజూరు అయిన ప్లే ఫీల్డ్స్ ( ఆట స్థలం) కంప్యూటర్లు ప్రయోగ శాల ,కెమిస్ట్రీ ప్రయోగ శాల మరియు గ్రంథాలయం ను తనిఖీ చేయడం జరిగింది. పాఠశాల హెడ్మాస్టర్ జయలక్ష్మి చే నిర్మాణం చేయడం ప్రశంసనీ యంగా ఉందని పేర్కొన్నారు. ఆమెతో పాటు సీఎమ్ఓ కరుణాకర్ మరియు ఏఈ జిలానీ బాషా కూడా సందర్శించి పాఠ శాలలో జరిగిన అభివృద్ధిని కొనియాడారు. సోషల్ ఆడిట్ లో భాగంగా జరుగుచున్న శిక్షణా శిబిరాన్ని సందర్శించి తగిన సూచనలు చేశారు. పాఠశాల హెడ్మాస్టర్ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని చేపట్టిన పనులన్నీ సకాలంలో పూర్తి గావించారని సంతృప్తి వ్యక్తం చేశారు.



# మద్దిరేవుల ఈడిగపల్లిలో నేరాలపై అవగాహన సదస్సు

– నేరాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలి – సిఐ కొండారెడ్డి



**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్** : సమాజంలో జరిగే నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి అన్నారు. బుధవారం మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లి సచివాలయంలో జరిగిన సమావేశంలో లక్కిరెడ్డిపల్లె సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర బాబు నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. వి.కొండారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సైబర్ నేరగాళ్ల గురించి ఎవరైనా మీకు ఓటిపి వచ్చింది నెంబర్ చెప్పండి బ్యాంకు నెంబర్ చెప్పండి అని అడిగిన ఎడల పోలీసు వారికి తక్షణమే ఫిర్యాదు చేయవలెను అంతే కాకుండా. జూదం, కోడి పందెం ఎక్కడైనా ఆడినచో మాకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలు నేరమని గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే ఐసిడిఎస్ సిబ్బంది గ్రామస్తులు మాకు సమాచారం చేర వేయాలన్నారు. ఎస్ఐ రవీంద్రబాబు మాటా డుతూ ప్రమాదాల గురించి గ్రామాలలోబెల్ట్ సాపు పెట్టిన. గుట్కా, మత్తు పదార్థాలు అమ్మిన అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకో బడునని ఆయన చెప్పడం జరిగింది అంతేకా కుండాప్రజలు పం డుగలకు వచ్చినప్పుడు బంగారం ధర ఎక్కువగా ఉన్నది కావున భద్రంగా భద్ర పరచుకొని వీధుల్లో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కొత్తవారు ఎవరైనా కనిపించినవెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సర్పంచ్‌తుమ్మలచంద్రమ్మ మాట్లాడుతూ గ్రామాలలో రైతుల వ్యవసాయ బోర్ల వద్ద కేబుల్ వైరు మోటర్లు రాత్రివేళల్లో చోరులు తీసుకెళుతున్నారని వీరిపైపోలీసులనిఘాఉంచాలనీ కోరారు. సమావేశంలోనాయకులు బాబుల్ రెడ్డి, ఆంజ నేయులు, అడ్వకేట్‌తుమ్మలవంశీకృష్ణ,పిసినందిని సచివాలయ సిబ్బంది,గ్రీన్‌అంబాసిడర్లుగ్రామస్థులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు

– నల్ల గంగమ్మ తల్లి ఆలయ చైర్మన్‌గా సుబ్బరాజు యాదవ్ – ఘనంగా సన్మానించిన టిడిపి శ్రేణులు



**సంబేపల్లి, మేజర్‌న్యూస్** : తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ ప్రతి నాయకున్ని కార్యకర్తను అధినాయకత్వం గుర్తించి పదవులు కట్టబెడుతుందని టిడిపి మండల అధ్యక్షులు వంగిమల్ల శివప్రసాద్ రెడ్డి సీనియర్ నాయకులు రవీంద్రారెడ్డి మండిపల్లి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. దేవర రాయి నల్ల గంగమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా నియమితులైన కూనాసి సుబ్బరాజు యాదవ్ ను బుధవారం సంబేపల్లిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ బీసీ నాయకులకు తెలుగుదేశం పార్టీ ,రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లిరాంప్రసాద్‌రెడ్డి నాయకత్వంలో గుర్తింపు లభిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని కొనియాడారు నీకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆలయఅభివృద్ధి కోసంకృషిచేయాలని సూచించారు ఈ సందర్భంగా చైర్మన్ సుబ్బరాజు యాదవ్ మాట్లాడుతూపార్టీఅధినాయకత్వం మంత్రి రాంప్రసాద్ రెడ్డి నాపై ఎంతో నమ్మకంతో చైర్మన్ గా ఎంపిక చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారి సేవలో నిమగ్నుడినై ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిని కలసి ఆలయ అభివృద్ధికి సహకరిం చాలని కోరతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య,టిడిపినాయకులువేణుగోపాల్ నాయుడు,కాటమయ్య,మాధంబసిరెడ్డి,దేవపట్ల ఆమర నాథరెడ్డి, శేషాద్రి రెడ్డి, హేమంత్ కుమార్ మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మదనపల్లిలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

– భక్తులు,ప్రజలు పాల్గొనాలని ఉత్సవ కమిటీ పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నేడు అనగా గురువారం మదనపల్లి పుర వీధుల్లో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం భక్తిశ్రద్ధల నడుమ జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం నుంచి ఉదయం 8 గంటలకు బయలు దేరి పుర వీధుల్లో,పట్టణంలో కేరళ వాయిద్యాలు,దేవరెద్దులు,చెక్కభజనలతో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహించబడునన్నారు. పట్టణ ప్రజలు,అయ్యప్ప స్వామి భక్తులు,అయ్యప్ప మాలదారులు స్వామివారి కృపకు పాత్రులుకావాలనికోరారు. కార్యక్రమంలోఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# నేడు తంబళ్లపల్లె ఎంపీపీ ఎన్నిక..



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె ఎంపీపీ ఉపఎన్నిక గురువారం పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య జరగడానికి అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటలకు ఎన్నికల అబ్జర్వర్ జాయింట్ కలెక్టర్ మేఘాస్వరూప్ సారథ్యంలో ఎన్నికల అధికారిగా డిఎల్డిఓ, స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి, ఉప ఎన్నికల అధికారిగా ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ లు నిర్వహిస్తారు. ఈ ఎన్నికకు 11 మంది ఎంపీటీసీ సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుందని ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ఎంపీటీసీలు ఎంపీపీ అభ్యర్థిని ప్రతిపాదించి మెజారిటీ ఎంపీటీసీలు చేతులెత్తి ఎన్నుకుంటారని తదుపరి మెజారిటీ సభ్యుల ఆమోదం పొందిన ఎంపీటీసీ ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేస్తారని అధికారులు తెలిపారు.

# 40 ఏళ్ల తర్వాత పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్న స్నేహితులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నలభై ఏళ్ల క్రితం ఒకే హాస్టల్‌లో కలిసి చదువుకున్న స్నేహితులు,జీవితంలో ఒక్కొక్కరూ ఒక్కో శాఖలో ఉన్నత స్థాయికి ఎదిగి,ఉద్యోగ సేవ నుండి విశ్రాంతి తీసుకొని తిరిగి ఒకే వేదికపై కలుసుకున్న అరుదైన క్షణాలు బుధవారం చోటుచేసుకొంది. రిటైర్డ్ చీఫ్ మేనేజర్ కె.రాజేంద్రన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక ముందుకు రాగా, సుమారు నలభై ఏళ్ల క్రితం హాస్టల్లో కలిసి చదువుకున్న పలు శాఖలకు చెందిన సీనియర్ సిటిజన్లుఈకార్యక్రమంలో ఆనందంగా పాల్గొన్నారు. బ్యాంకింగ్ సెక్టరు, రెవెన్యూ,పోలీస్ శాఖ, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, పోస్టల్ శాఖ,ఫిషరీస్ శాఖ,ఆల్ ఇండియా రేడియో, ఎల్ఐసీ,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,ఈఎస్ఐ వైద్యశాఖ తదితర శాఖల్లో ఉన్నతస్థాయి ఉద్యోగాల నుంచి విరమణపొందినఅధికారులు హాజరై పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. హాస్టల్ రోజుల్ని గుర్తుచేసుకుంటూ ఆ విలువైన స్నేహబంధాన్ని తిరిగి స్మరించుకున్న సందర్భంగా భావోద్వేగంగా, నవ్వుల హర్షధ్వానాలతో సాగింది. ఎన్నో సంఘ టనలు, అనుభవాలు చర్చలయ్యాయి. తమ తమ రంగాల్లో సాధించిన విజయాలు,జీవితం నేర్పిన పాఠాలు ఒకరికొకరుచెప్పారు. ఈకార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించిన కె.నరసింహులు, వి.ముని వెంకటప్పలను మిత్రులందరూ అభిన ందించారు. ఇలాంటి కార్యక్రమాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని,పాతస్నేహాలనుమరింత బలపరు స్తాయనిపాల్గొన్నవారు అభిప్రాయ పడ్డారు. ఆప్యాయత, ఆనందం,జ్ఞాపకాలతోనిండిన ఈ పూర్వ విద్యార్థుల కలయిక అందరికీ చిరస్మరణీయంగా మిగిలింది.

# ఆదిత్యలో జాతీయస్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

### ఎఫ్‌డీపీ పోస్టర్ ఆవిష్కరించిన కళాశాల యాజమాన్యం - ప్రముఖ విద్యావేత్తలు హాజరవుతున్నట్లు వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోనిఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (యూజీసీ ఆటానమస్)లో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్,(మేధోసంపత్తి హక్కుల సెల్) మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నుండి నిర్వహిం చనున్న మూడురోజుల జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) పోస్టర్‌ను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్,సైబర్‌సెక్యూరిటీ మరియు క్వాంటం కంప్యూటింగ్ ఫర్ ఎంబెడెడ్ అండ్ ఐఓటీ సిస్టమ్స్" అంశంపై ఈ ఎఫ్‌డీపీని డిసెంబర్ 11 నుంచి 13 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటలవరకుఆన్‌లైన్‌విధా నంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ఆర్.రామమోహన్ రెడ్డి ,ప్రెసిడెంట్ ఎం.నాగమల్లా రెడ్డి,డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల అధ్యక్షత వహించనున్నారు.ఈ కార్యక్రమం దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలు మరియు పరిశ్రమలకు చెందిననిపుణులురిసోర్స్‌పర్సన్లుగా పాల్గొనను న్నారు.వీరిలో ఐఐఎస్‌సీ,బెంగళూరుకి చెందిన ప్రొఫెసర్ ఆనంది గిరిధరన్,ఎంఎస్ రామయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,బెంగళూరుకి చెందిన డాక్టర్ సంగీత.వి,యూనివర్సిటీ విశ్వేశ్వరయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్,బెంగళూరుకి చెందిన డాక్టర్ సౌమ్యమ గుంజల్ జి.హెచ్,నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ,గోవాకి చెందిన డాక్టర్ చరణ్ పనెం,అలాగే హెవ్లెట్ ప్యాకర్డ్ ఎంటర్‌ప్రైజ్,బెంగళూరుకు చెందిన మిస్ సుప్రియా కంథానియా ఉన్నారని నిర్వాహకులు తెలిపారు.ఈ ఎఫ్‌డీపీకి దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు మరియు విద్యాసంస్థల నుంచి 150 మందికిపైగా పాల్గొనేవారు నమోదు చేసుకున్నారు.ముఖ్యంగా కేరళ, తమిళనాడు, కర్ణాటక,మధ్యప్రదేశ్,మహారాష్ట్ర,తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఇంజినీరింగ్ కళాశాలల అధ్యాపకులు మరియు రీసెర్చ్ స్కాలర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషమని కళాశాల డైరెక్టర్ డా.ఎస్.రామలింగా రెడ్డి తెలిపారు.రాబోయే మూడురోజుల పాటు జరగనున్న ఈ ఎఫ్‌డీపీ ద్వారా పాల్గొనేవారికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో తాజా ధోరణులపై విశదమైనఅవగాహన లభిస్తుందన్నారు.ఈ ఎఫ్‌డీపీకి డాక్టర్ పి.గంగాధర రెడ్డి (ఆర్ అండ్ డీ కన్వీనర్) ప్రధాన కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.డాక్టర్ జె.ప్రదీప్ (అసోసియేట్ ప్రొఫెసర్,ఈసీఈ) శ్రీ కె.బాల చంద్ర (అసిస్టెంట్ ప్రొఫెసర్,ఈసీఈ) ఈ కార్యక్రమానికి సహ-కన్వీనర్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించబడుతుందని,కార్యక్రమానికి సంబంధించిన సమావేశ లింక్‌ను ముందుగానే నమోదు చేసుకున్న వారికి అంద జేస్తామని,కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎఫ్‌డీపీ కన్వీనర్లు తెలిపారు.

# పిపిపి విధానంలోకి మెడికల్ కాలేజీలను తీసుకెళ్లడం సిగ్గుచేటు

### మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ విమర్శ



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వై.యస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో తీసుకొచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడాన్ని నిరసిస్తూ మదనపల్లె నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ పేర్కొన్నారు.మదనపల్లె నియోజకవర్గంలో కోటి సంతకాలు కార్యక్రమంలో తీసుకున్న ప్రతులను స్థానిక వైసిపి కార్యాలయం నుంచి ఊరేగింపుగా రాయచోటి వైసిపి జిల్లా కార్యాలయానికి తరలించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ వైసిపి నాయకులు శ్రీనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా నిసార్ అహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు జగన్మోహన్ రెడ్డితీసుకోచ్చిన17మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలని చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు.కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆస్తుల్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు.ధన దాహంతో సీఎం,ఆయన కుమారుడు కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేం దుకు చూస్తున్నారని దీనిని వైయస్ఆర్సిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోందని వెల్లడించారు.ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈనెల 15వ తేదీన జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి రాష్ట్ర కార్యాలయానికి ప్రతి నియోజకవర్గ నుంచి వచ్చిన కోటి సంతకాల బండిల్స్ తరలిస్తామని,అక్కడి నుంచి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ ను కలిసి కోటి సంతకాల సేకరణ ప్రతులు అప్పగించే కార్యక్రమంవుంటుందని వివరించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా, జడ్పీటీసీ ఉదయ్‌కుమార్,కౌన్సిలర్లు,ఓసర్పంచులు ,ఎంపిటీసిలు, రామసముద్రం, నిమ్మనపల్లె,మదనపల్లె రూరల్‌వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపి నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

### హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాంరెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ద్వారకనాథ్ రెడ్డి ఆరా



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ వైసీపీ కుటుంబ సభ్యుడు హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడుకంచిబలరాం రెడ్డి అనారోగ్యంతో నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి బుధవారం కంచి బలరాంరెడ్డి నివాసంలో పలకరించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే తనకు ముఖ్యమని,ఎవరికి ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే అండగా ఉంటానన్నారు.పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన కంచి బలరాంరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అలాగే బి.కొత్తకోట పట్టణంలోని వైసిపి ఒకటో సచివాలయం కన్వీనర్ గుమ్మడికాయల చాంద్‌బాషానివాసంలో వారి కుటుంబ సభ్యులుతో కాసేపు ముచ్చటించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్, నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డిహరి, వైసిపి పట్టణ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ,కంచి కోదండ,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్ఎస్ ఫయాజ్,ప్రభుత్వ ఆసుపత్రి మాజీ డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి,వైసిపి ఒకటో సచివాలయం కన్వీనర్ జి.చాంద్ బాషా,పిటిఎం మండలం బూత్ కమిటీ అధ్యక్షుడు కె.మంజునాథ్ రెడ్డి,కో-ఆప్షన్ మెంబర్ నాసర్, హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచి సురేందర్ రెడ్డి,పట్టణం బూత్ కమిటీ అధ్యక్షుడు ఇంతియాజ్,నియోజవర్గంవిద్యార్థివిభాగం అధ్యక్షుడు అభిలాష్ రెడ్డి,తరుణ్ రెడ్డి,బసిరెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి ప్రవీణ్ కుమార్,జిల్లా వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు షేక్ అయూబ్ బాషా,వైసిపి నాయకులు పి.రఫీ,రాయల్‌సలీం,నరసింహ నాయుడు, సబ్జి, నక్క సంతోష్,పవన్ రాయల్, బీసీ కాలనీ బావాజన్,బోయవీధి మంజు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ పథకాలను గ్రామస్థాయిలో గడపగడపకు తీసుకెళ్లాలి



**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను గ్రామ స్థాయిలో గడపగడపకు తీసుకువెళ్లి ప్రజలకు చేరువ అయ్యేలా కార్యాచరణ రూపొందించి, పార్టీ బలోపితానికి కృషి చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గజపతిరాజు తెలిపారు. బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పిలుపుమేరకు మండల కన్వీనర్ రేపన వేపన శివప్రసాద్ అధ్యక్షతన ఇన్చార్జి డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు పర్యవేక్షణలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు . మోడీ అడుగుజాడల్లో గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కేంద్ర పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి వారిని చైతన్య పరచాలన్నారు. గ్రామస్థాయి నుండి కమిటీలను వేసి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యకర్తలు వెంకటేశ్, ఇబ్రహీం, పర్వత్ రెడ్డి, సాయికుమార్ రాజు, సలావుద్దీన్, అల్లా బకాష్, రెడ్డప్ప నాయుడు, సురేందర్ రాజు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# పండగ వాతావరణంలో ధరణి కుమార్ రెడ్డి జన్మదిన సంబరాలు



**పీలేరు మేజర్‌న్యూస్ :** కలికిరి ధరణి హెూటల్ యజమాని పులి సత్య నారాయణ రెడ్డి తనయుడు పులి ధరణి కుమార్ రెడ్డి జన్మదిన సంబరాలు బుధవారం ధరణి హెూటల్ ముందు కేకు కట్ చేసి ముందుగా తండ్రి కి తిన్పించిగాతండ్రికుమారుడుకి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హాజరైన స్నేహితులు బంధువులు శ్రేయోభిలాషులు ధరణి కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపినిండు నూరేళ్లు సంతోషంగా ఆరోగ్యంగా జీవించాలని ఆశీస్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బి. పురుషోత్తం రెడ్డి జనార్ధన రెడ్డి, ఆదినారాయణరెడ్డి,అంజనకుమార్, రాకేష్ వైజాగ్, శేఖర్, మల్లి,బబులు డ్రైవర్ వెంకీ,బావాజీ ధరణి హెూటల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# పంచాయతీల ఆర్థిక లావాదేవీలు ఆన్లైన్లోనే జరగాలి

### స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది స్వామిత్ర సర్వేపై దృష్టి సారించాలని నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన సచివాలయ సిబ్బంది తో జరిగిన సమీక్షలో స్వామిత్ర సర్వే త్వరగా పూర్తిచేయాలనిపంచాయతీల ఆర్థిక లావాదేవీలు పూర్తిగా ఆన్లైన్లోనే జరగాలని ఆదేశించారు.పంచాయతీల ఆదాయవనరులు పెంపుతో పాటు పన్ను వసూళ్ళు,గ్రామాలలోనిసమస్యలుఎప్పటికప్పుడుపరిష్కరించాలనిసూచించారు. అనంతరంతంబళ్లపల్లె సిద్ధారెడ్డి గారి పల్లెలో స్వామిత్ర సర్వే కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు సలహాలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో పట్నాయక్, డిప్యూటీఎంపీడీవోమారుతీకుమార్, కార్యదర్శులు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



# అన్నమాచార్య విశ్వవిద్యాలయ లా కాలేజ్‌లో వైభవంగా ప్రారంభోత్సవం




**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వ విద్యాలయం (ఏయు) లా కళాశాలలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట 3 వ అదనపు జిల్లా , సెషన్స్ జడ్జి ఎస్. ప్రవీణ్ కుమార్, గౌరవ అతిథిగా రాజంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ అడ్వకేట్ పీ. హనుమంత నాయుడు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అన్నమాచార్య విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డా. సి. గంగి రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి, అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్టు వైస్‌చైర్మన్ శ్రీ సి. యల్లారెడ్డి , రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లిఖార్జున రావు పాల్గొన్నారు.ముఖ్య అతిథి ఎస్. ప్రవీణ్‌కుమార్ ప్రసంగిస్తూ, న్యాయవాది విధులు, లా విద్య ప్రాధాన్యత, ప్రతి పౌరుడికి చట్టాలపై ప్రాథమిక అవగాహన ఎంత అవసరమో వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే న్యాయం సజావుగా అమలవుతుందని తెలిపారు. నేటి యువత అన్ని రంగాల్లో ఆసక్తిచూపుతున్నప్పటికీ, లా కోర్సు వైపు ఎక్కువగా మొగ్గు చూపడం శుభపరిణామమని అన్నారు. ఐఏఎస్,ఐపీఎస్,రిజిస్ట్రార్‌లు,రాజకీయ నాయకులు వంటి ఉన్నతస్థాయి పదవుల్లో ఉన్నవారు న్యాయ విద్యను అభ్యసిస్తే పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతూ, అవినీతి తగ్గే అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. లా విద్యను అభ్యసించేందుకుచేరిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను హృదయపూర్వకంగా అభి నందించారు. తొలి బ్యాచ్ విద్యార్థులు రాబోయే జూనియర్స్ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. గౌరవఅతిథిపి.హనుమంత నాయుడు మాట్లాడుతూ, అన్నమయ్య జిల్లాలో ఇది తొలి లా కళాశాల కావడం గర్వకారణమని తెలిపారు. లా అనేది కేవలంఒకకోర్సుమాత్రమేకాదని, అది సమాజానికి న్యాయాన్ని అందించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు.వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి మాట్లా డుతూ, బిబిఎల్ (లా కోర్సు) సమాజానికి ఎంతో ఉపయోగకరమని, న్యాయ అవగాహనతోప్రజలుసమాజాన్ని సమర్థవంతంగా నడిపించ గలరని చెప్పారు.ఛాన్సలర్ డా సి.గంగిరెడ్డి మాట్లాడుతూ న్యాయశాస్త్రం ప్రతి పౌరుడిలో నైతిక బాధ్యతను పెంపొందిస్తుందని, న్యాయ విద్య ద్వారా సమాజంలో న్యాయం, సమానత్వం మరింత బలోపేతమవుతాయని తెలిపారు.








# నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడల్లో బి.కొత్తకోట విద్యార్థుల ప్రతిభ

– పలు విభాగల్లో విజేతలకు బహుమతులు ప్రదానం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో చంద్రగిరి సమీపంలోని ఎస్.ఎం.పి.ఎస్ బాయ్స్ క్యాంపసులో జరిగిన నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీల్లో స్థానిక నారాయణ హైస్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి 25 పాఠశాలలు విద్యార్థులు పాల్గొనగా అందులో పలు విభాగల్లో మొదటి,ద్వితీయ స్థానాలలో విజేతలుగా మన పాఠశాల విద్యార్థులు నిలవడం మన పాఠశాలకి గర్వకారణమని ప్రిన్సిపాల్ ప్రభాకర్ ప్రశంసించారు.ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు విశిష్ట అతిథులు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్ర మంలో డీజీఎంకొండలరావు,ఏజీఎంలు,ఆర్.ఐలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట సిద్దపట్టం మండలాలను కడపలోనే కొనసాగించాలి

– ఒంటిమిట్టలో ర్యాలీలు ఉద్యమానికి ఊపిరి – సిద్ధవటం తెలుగుదేశం పార్టీ నాయకురాలు. కోటపాడు సుబ్బమ్మ, సిద్ధవటం మహిళా అధ్యక్షురాలు. కమల్



**ఒంటిమిట్ట ,మేజర్‌న్యూస్ :** సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లా రాయచోటిలో చేర్చడం బాధాకరమని సిద్దటం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు కోటపాడు సుబ్బమ్మ. మహిళా అధ్యక్షురాలు కమల్ బి అన్నారు. సిద్ధవటం నుండి రాయచోటికి వెళ్లాలంటే 100 కిలోమీటర్ల పైగా ప్రయాణం చేయాలి అదే కడప అయితే 25 కిలోమీటర్లు మాత్రమే వస్తుంది. ఒంటిమిట్ట సిద్ధపట్టం ప్రజలు కలెక్టర్ ఆఫీస్ కు పోవాలంటే టైం ప్రకారం బస్సులు దొరకవు ఇక్కడ నుండి రాయచోటికి వెళ్లేసరికి ఆఫీసులు కూడా మూతపడతాయి వికలాంగులకు. వృద్ధులకు మహిళలకు చాలా క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి తెలుగుదేశం పార్టీ అధినేత సీఎం. చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట సిద్ధపటం మండలాలను దృష్టిలో ప్రజల సౌకర్యార్థము ఈ రెండు మండలాలనుకడపలోనేఉంచాలని. కాకపోతే రాజంపేట జిల్లా కేంద్రంగా చేసిన మాకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు జై తెలుగుదేశం. జై జై తెలుగుదేశం సీఎం చంద్రన్న ఒంటిమిట్ట సిద్ధపటం మండలాల గురించి ఆలోచించాలన్నారు.



# చెంబకూరులో స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్

– హాజరైన వైద్యాధికారిణి పి.జాహ్నవి,సీడీపీఓ నాగవేణి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** చెంబకూరు పి.హెచ్.సిలో జరిగిన స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరానికి వైద్యాధికారిని డా.పి. జాహ్నవి,సీడీపీఓ నాగవేణి,ఎంపీహెచ్ఈఒ టి.వి.రమణలు హాజరయ్యారు. ఇందులో భాగంగా రక్తహీనత,టీనేజ్ ప్రెగ్నెన్సీ,హాస్పిటల్ డెలివరీ, టీకాలు వేయడం, పోషకాహారం,పల్స్ పోలియో వంటి హైరిస్క్ కేసులపై అవగాహన కల్పించడం జరిగింది.ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరంలో మహిళల ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సమగ్రంగా వివరించడం జరిగిందన్నారు.అలాగే మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఏఎన్ఎంలు,సిహెచ్ఓలు,అశాలు పాల్గొన్నారు.

# విజయభారతి విద్యార్థిని అర్.సాయి నీహిరాకు అరుదైన గౌరవం

కలామ్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు – అభినందించిన పాఠశాల చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రతిభతోపాటు పథకాలు సాధించినప్పుడే కరాటే విద్యార్థులకు తగిన గుర్తింపు వస్తుందని విజయభారతి స్కూల్ చైర్మన్ డాక్టర్ యన్.సేతు పేర్కొన్నారు.కలామ్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో 2వ తరగతి చదువు తున్నయన్.యస్.నిశ్చిత అర్.యస్వంతుల కుమార్తె అర్.సాయి నీహిరా వరల్డ్ రికార్డు సొంతం చేసు కుంది.ఒక నిమిషంలోపు 170 పంచులు ప్రదర్శించి అతి చిన్న వయసులో వరల్డ్ రికార్డును కైవసం చేసుకుంది. కలామ్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నిర్వాహకులు కుమార్వెల్ సర్టిఫికెట్ మెమెంటానుఅందజేశారు.ఈసందర్భంగావిజయ భారతి స్కూల్‌చైర్మన్ డాక్టర్ యన్.సేతు మాట్లాడు తూ కరాటే మాస్టర్ మాణిసాయి పిల్లలకు కరాటే నేర్పించే విధానం పిల్లలకు ఆకర్షణీయంగా ఉం టుందని పేర్కొన్నారు.యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్‌వ్యవస్థాపకులు స్వర్గీయ గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఎ. ఆర్.సురేష్‌శిక్షణఆశీస్సులతో మాకు సాధ్య మయిందని యూత్ కరాటే క్లబ్ ప్రెసిడెంట్ రెన్షి యమ్.మనిసాయి స్పష్టం చేశారు

# పాపేపల్లెలో ఘనంగా వాటర్ షెడ్ మహోత్సవం

**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** మండలంలోని పాపేపల్లెలో మైక్రో వాటర్షెడ్ నందు వాటర్షెడ్ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా భూమి పూజ,స్వచ్ఛ భారత్,ర్యాలీ మరియు వాటర్షెడ్ యందు చేసిన పనులు జాతికి అంకితం చేస్తూ జలహారతి ఇచ్చారు.మండలంలో వాటర్ షెడ్ పనులు శరవేగంగా నిర్వహిం చబడుతుందని,ఇందుకు ప్రభుత్వం తగనన్ని నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు,రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్షెడ్ ఛైర్మెన్,ఎంపీటీసీ,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,వాటర్ షెడ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ కోదండ రామయ్యనీ ఉనికి ఎక్కడ అన్నమయ్య జిల్లాలోనా కడప జిల్లా నా?

-అంధ్ర భద్రాద్రిఏకశిలా నగరం ఒంటిమిట్ట మండల ప్రజల అవేదన – ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** భారతదేశంలోనే రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట ఈ కోదండ రామాలయం చరిత్ర కనీ విని ఎరుగనిది ఇంతటి చరిత్ర కలిగిన పురాతన ఆలయాన్ని అన్నమయ్య జిల్లా రాయచోటిలో కలపడం ఎంతటి సోచనీయం ఒంటిమిట్ట ప్రజల గుండెల్లో గుబులు రేపుతుంది ఎప్పటి నుంచో ఒంటిమిట్ట సిద్ధపటం మండలాలు కడప జిల్లాలో విలీనమై ఉన్నాయి ఇప్పుడు కొత్తగా రాయచోటికి వెళ్లాలంటే 100 కిలోమీటర్ల పైగా ప్రయాణం చేయాల్సి వస్తుంది అదే కడపకు వెళ్లాలంటే 25 కి.మీ ప్రయాణం చేయవలసి వస్తుంది ఆఫీసు పనుల మీద ఇక్కడ నుంచి వెళ్లాలంటే రాయచోటికి వెళ్లేసరికి ఆఫీసులకి తలుపులు వేసేస్తారు కాబట్టి ప్రభుత్వం స్పందించి ఒంటిమిట్ట సిద్ధపటం మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలని ఒంటిమిట్ట సిద్ధపటం ప్రజల ఆవేదన.



# మదనపల్లి జిల్లా సాధనలో శాసనసభ్యుల కృషి అభినందనీయం

– టమోటో మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం – రజక సంఘాల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి జిల్లా సాధనలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా కృషి అభినందనీయమని రజక సంఘాల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ బిసి సెల్ మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబులు ఇచ్చిన మాటకు కట్టుబడి మదనపల్లె జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చి నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.బుధవారం స్థానిక టమోటో మార్కెట్ యార్డులో ఎంఆర్ఎం టమోటా మండి నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముసలికుంట నాగయ్య అధ్యక్షతన రజక సంఘాల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా చిత్రపటానికి పాలాభిషేకం చేసి జిల్లాను తీసుకురావడంలో ఎమ్మెల్యే చొరవను కొనియాడారు.ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మదనపల్లి జిల్లా ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సుదీర్ఘకాలంగా జిల్లా సాధన కోసం ఉద్యమ బాటలో తమవంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఇందులో భాగంగా రామసముద్రం మీదుగా మదనపల్లి నుంచి గుర్రంకొండ వరకు పాదయాత్ర చేసి మదనపల్లి జిల్లా ఆవశ్యకతను బలంగా వినిపించిన విషయాన్ని గుర్తు చేశారు.అలాగే జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమానికి మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందేనన్నారు.జిల్లా ప్రజల ఆకాంక్షను శాసనసభ సమావేశాల్లో గొంతెత్తి చాటి ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకునే విధంగా ఒత్తిడి తీసుకువచ్చారన్నారు.ఎంతో ఘన చరిత్ర కలిగిన మదనపల్లె ఎట్టకేలకు జిల్లాగా మారడం పట్ల ఎమ్మెల్యే షాజహాన్ బాషాను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రజక సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు ముదిమడుగు రామ్మూర్తి, వెంకట రమణమ్మ,లలిత, చంద్రమ్మ,లక్ష్మీదేవి,చంద్రశేఖర్,రెడ్డెప్ప,మీసేవరమణ,రామాంజులు,చలపతి,నరేంద్ర,గంగాధర్,వెంకటేష్,రజక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ‘హిజాబ్’ తొలగించాలనడం అమానుషం

– బాధ్యులపై చర్యలకు మైనారిటీ నాయకుల డిమాండ్



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా మెడికల్ కళాశాలలో మంగళవారం పరీక్షల సమయంలో ఒక ముస్లిం విద్యార్థినిని హిజాబ్ తొలగించాలని బలవంతం చేయడం అమానుషమని వైసీపీ మైనారిటీ నాయకులు ఖండించారు.బుధవారం రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,కలకడ సర్పంచ్ షావత్ అలీ ఖాన్లు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలో ఈ సంఘటన చోటుచేసుకోవడం దారుణమన్నారు. పరీక్షకు హాజరయ్యే ముందే బాధిత ముస్లిం విద్యార్థినిని భద్రతా సిబ్బంది పూర్తిస్థాయిలో తనిఖీ చేశారని,అయినప్పటికీ పరీక్ష గదిలోని సిబ్బంది హిజాబ్ తొలగించాలని బలవంతం చేయడం గర్హనీయమన్నారు.పరీక్షా నియమావళిలో హిజాబ్ ధరించడం నిషేధం కాదని,హాల్ టికెట్ గుర్తింపు ధృవీకరణను కూడా పూర్తి చేసుకున్నప్పటికీ పరీక్షా హాలులో హిజాబ్ తొలగించాలని ఒత్తిడి చేయడం వ్యక్తిగత గౌరవానికి,మతపరమైన హక్కులకు భంగం కలిగించడమేనన్నారు.హిజాబ్ తొలగించాలనడం రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 21,25 హక్కులకు విరుద్ధమన్నారు.శ్రీ పద్మావతి మహిళా మెడికల్ కళాశాలలో జరిగిన ఈ సంఘటనపై తక్షణం విచారణ జరపాలని,బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం స్పష్టమైన మార్గ దర్శకాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి విద్యార్థి వ్యక్తిగత,మతపరమైన గౌరవాన్ని కాపాడే విధంగా సురక్షిత వాతావరణం కల్పించాలన్నారు. మతపరమైన ఆచారాలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఇష్తియాఖ్, కరీముల్లా,ఇస్హాఖ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం

సీఐ వెంకటేశులు




**పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలంలోని మద్దయ్యగారి పల్లి గ్రామంలో బుధవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ ఆదేశాల మేరకు ములకలచెరువు సీఐ వెంకటేశులు ఎస్సై పరమేష్ నాయక్ గ్రామంలో పర్యటించి, నేరాలపై, భద్రతా ప్రమాణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశులు మాట్లాడుతూసైబర్ మోసాలపై అప్రమత్తత: ‘డిజిటల్ అరెస్ట్’ వంటి మోసాలపై, అపరిచితుల కాల్స్‌కు స్పందించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ద్విచక్ర వాహనదారులురోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు బాధ్యత వహించాలని తెలిపారు.మహిళా, ఆస్తి భద్రత: చైన్ స్నాచింగ్ వంటి దొంగతనాలు జరగకుండా స్వీయ-రక్షణ చర్యలు తీసుకోవాలని, ఆస్తి సంబంధిత నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాల్య వివాహాలు, మహిళలపై నేరాలను ఎదుర్కోవడానికి సంబంధించిన చట్టాలు, పోలీసు సహాయం పొందే విధానాలను వివరించారు.మోసపూరిత లోన్ యాప్స్ తక్షణ రుణాలు ఇచ్చే మోసపూరిత యాప్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వాటి ద్వారా జరిగే వేధింపుల గురించి ప్రజలను అప్రమత్తం చేశారు.అక్రమ కార్యకలాపాలు, బెట్టింగ్‌లు లేదా అనుమానాస్పద వ్యక్తులు గమనించినట్లయితే, భయం లేకుండా తక్షణమే డయల్ 112 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు పెరిగి నప్పుడే నేర రహిత సమాజాన్ని నిర్మించగలం,” అని అన్నారు ఎస్పీ ఆదేశాల మేరకు నిత్యం కొనసాగిస్తామని సీఐ వెంకటేశులు స్పష్టం చేశారు.

# చౌక దుకాణాలను తనిఖీ చేసిన ఎమ్మార్వో

**కలికిరి మేజర్‌న్యూస్ :** కలికిరి మండల కేంద్రం నందు గల చౌక దుకాణాలను తహశీల్దార్ హరికుమార్ తనిఖీ చేశారు. బుధవారం పట్టణంలో గల ప్రభుత్వ చౌక దుకాణాల లో తనిఖీలు నిర్వహించి రాగులు, బియ్యం, చక్కెర సక్రమంగా అందుతున్నాయా లేదా అని కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. సరుకులు తీసుకున్నటువంటి కార్డులను స్కాన్ చేసి వారు తీసుకున్న సరుకుల వివరాలు, ఏ వస్తువు ఎంత పరిమాణం తీసుకున్నది, వాటి ధర ఎంత అని విచారణ జరిపి, సరుకుల నాణ్యత గురించి ఆరా తీశారు. రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని, తూనికల్లో ఎలాంటి తేడాలు రాకుండా చూడాలని, సమయపాలన పాటించాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రసాద్ రెడ్డి, కార్డుదారులు పాల్గొన్నారు.

# విశ్వం కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల సదస్సు

– ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి వెల్లడి




**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్.ఎస్.ఎస ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ మానవ హక్కులు గురించి తెలుసుకొని వాటి ప్రత్యేకతను అన్ని వర్గాల వారికీ చెప్పాలని వీటిలో అందరూ సమానులని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ టి.ఎస్.గౌస్ బాషా మాట్లాడుతూ దేశంలో మానవహక్కులు రాజ్యాంగ పరంగా అందరికీ రావాలని అందరూ స్వేచ్ఛగా జీవించాలని తెలిపారు.ఎన్.ఎస్.ఎస్.కో-ఆర్డినేటర్ అర్షద్ అలీ మాట్లాడుతూ ఎన్. ఎస్.ఎస విద్యార్థులు చదువే కాకుండా మానవహక్కుల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్‌డి.రమణారెడ్డి,వైస్‌ప్రిన్సిపాల్‌టి.ఎస్.గౌస్‌బాషా,అధ్యాప కులు ,ఎన్.ఎస్.ఎస కో-ఆర్డినేటర్ అర్షద్ అలీ,బి.టెక్ విద్యార్థులు పాల్గొన్నారు.



# అంకిశెట్టిపల్లెలో కొనసాగుతున్న ప్రత్యేక శిబిరం

– ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే సేవాకార్యక్రమాలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజు బుధవారం అంకిశెట్టిపల్లి గ్రామపంచాయతీలోని రామాపురం క్లస్టర్లులో క్లీన్ అండ్ గ్రీన్ మరియు పచ్చదనం పరిశుభ్రత గురించి ప్రజలలో అవగాహన కల్పించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు డిజిటల్ సర్వేపైన అవగాహన కల్పిస్తూ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో ప్రతి ఒక్కరూ డిజిటల్ సేవల గురించి అవగాహన కలిగి ఉండాలని,అదేవిధంగా ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమము పథకాల గురించి వాట్సప్ సేవలో వినియోగించుకోవాలని కోరడం జరిగింది.భోజన విరామం తర్వాత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కొన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఉర్దూ అధ్యాపకురాలు ఆయేషా మరియు మెహర్,నిఘార్ పాల్గొని వాలంటీర్లకు ఎన్ఎస్ఎస్ ఆవశ్యకత గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులతోపాటు అంకిట్టిపల్లి గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# దివ్యాంగులను దైవ సమానుల భావించి చేరదీయాలి

**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :** దివ్యాలను దైవ సమానులుగా భావించి దగ్గరికి చేరదీయాలని ఎంఈఓలు 1చక్రినాయక్2 వెంకటసుబ్బయ్యాలు పేర్కొన్నారు ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా బుధవారము స్థానిక జడ్పీ ఉన్నత (బాలుర) పాఠశాలలో రాయచోటి లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు దివ్యాంగులు ఉన్నత భవిష్యత్తు కోసం ప్రత్యేక పాఠశాలలు వినికిడి యంత్రాలు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందనివీటిని దివ్యాంగుల విద్యార్థులు సద్దినం చేసుకోవాలన్నారు అంతేకాకుండా పాఠశాల వెళ్ళడానికి ఉచితంగా ప్రయాణ ఖర్చులు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంప్రత్యేక డిగ్రీ కాలేజీలు ఆర్థిక సబ్సిడీ పథకాలు మరెన్నో సౌకర్యాలు ప్రభుత్వఅందిస్తుందన్నారులైన్స్‌క్లబ్‌అధ్యక్షుడుశ్యామ్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రతి ఏటా నూతన వస్త్రాలు పరికరాలు అందిస్తున్నామని ఆయన అన్నారుఅనంతరందివ్యాంగులవిద్యార్థులకుతిథిభోజనం స్వీట్లు పంచిపెట్టారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్ ఎంపీపీ ప్రధా నోపాధ్యాయుడు పూజారివెంకటేశ్వర్లు జడ్పీబాలికల ప్రధానోపాధ్యా యురాలు కృష్ణమ్మ ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డిదివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్ ఇంస్టాలేషన్ తో నాణ్యమైన విద్యుత్తు



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె ఐకెపి కార్యాలయంలో బుధవారం ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో పి యం సూర్యఘర్ సోలార్ పవర్ ఉపయోగాలపై మహిళా సంఘాలకు యాక్సిసో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు బెదురు ఇల్లేష్ బాలమురుగన్ లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలమురుగన్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం లోసోలార్ పవర్ ఏర్పాటుతో వినియోగదారులు మూడు దశాబ్దాల పాటు కరెంటు బిల్లు చెల్లించకపోగా ఆదాయం సమకూరుతుందని ఒకసారి సోలార్ రూఫ్ టాప్ ఇంస్టాలేషన్ చేసుకుంటే 30 ఏళ్లపాటు నాణ్యమైన విద్యుత్తు తోపాటు విద్యుత్ చార్జీలు ఉండవని సూర్యఘర్ పథకంలో సబ్సిడీతో ప్రతి మహిళా సభ్యురాలు సోలార్ రూట్ టాప్ ఇన్ స్టాలేషన్ చేసుకొని ప్రతి ఒక్కరికి అవగాహనకల్పించాలన్నారు. ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో సూర్యఘర్ పథకం సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో విద్యుత్ బిల్లుల సమస్యను అధిగమించి ఆదాయం పెంచుకోవాలని సూచించారు. సోలార్పవర్రూఫ్టాప్చేయించుకునేలబ్ధిదారులుఈఫోన్నెంబం ్(86882 67029)ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఐకెపిసీసీలుకత్తి నరసింహులు,రమణ , ఆదిలక్ష్మి, భాష,సంఘమిత్రలు, మహిళ సభ్యులు పాల్గొన్నారు.

## పశువులకు బొబ్బల వ్యాధి రావడంతో రైతుల ఆవేదన..



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో పాడి పశువులకు బొబ్బల వ్యాధి సోకి పశువులు తీవ్ర అస్వస్థతకు గురై పాడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొటాల, ఆర్ ఎన్ తాండ, తంబళ్లపల్లెతో పాటు పలుచోట్ల పశువులకు బొబ్బలు వ్యాధి సోకి శరీరం పూర్తిగా బొబ్బలు తో అస్వస్థతకు గురై నీరస పడిపోతున్నాయి. స్థానికంగా గల పశు వైద్య సిబ్బంది చికిత్సలు చేస్తున్నా వ్యాధి తీవ్రత తగ్గడం లేదు. రోజు రోజుకుఈబొబ్బలవ్యాధిప్రబలుతుండడంతోరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి పశువైద్య శాఖ అధికారులు వెంటనే స్పందించి బొబ్బల వ్యాధి నివారణకు శాశ్వత పరిష్కారం చూపించాలని పాడి రైతులు కోరుతున్నారు.